


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 4 ఆగష్టు 2025 పేజీలు 8

# ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ 9 వరకు నిర్వాసితులకు డబ్బులు ఇప్పిస్తా




**- ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం - 175 కోట్ల తో పాటు మరో 14 కోట్లు మంజూరు..!**

**- నిర్వాసితులతో కలసి భోజనం - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వ్యాఖ్యానాలు**

**జడ్చర్ల అర్బన్ , మేజర్ న్యూస్ :** ఉదండపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9వ తేదీ వరకు అర్ అండ్ ఆర్ ప్యాకేజీ డబ్బులను ఇప్పిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం ముంపు గ్రామాల ప్రజల తో కలసి సహపంక్తి భోజనాలు చేశారు. తమ గ్రామంలో సహపంక్తి భోజనాలకు వస్తున్న ఎమ్మెల్యేను ప్రజలు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన జిల్లా వాసుడేనని ఆయన సహకారంతో మన సమస్యలు పరిష్కరించుకుందాం అని అన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామూహిక భోజనాలను ఏర్పాటు చేశానని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణం సందర్భంగా భూములు, ఇండ్లు కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్న విషయమే అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పటికే మెజారిటీ బాధితులకు నష్టపరిహారం మంజూరి అయ్యిందనీ, ఇప్పటికే కొందరికి చెల్లింపులు జరిగాయన్నారు. మిగిలినవారికి డిసెంబర్ 9 వరకు పూర్తి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఖాతాలో ప్రభుత్వం 175 కోట్లు జమ చేయగా ఇంకా 14 కోట్లు కూడా మంజూరు అయ్యాయని దీంతో ఇప్పుడు 189 కోట్ల రూపాయలు వచ్చాయని అన్నారు. మీరు పుట్టి పెరిగిన ఊరు,భూములను కోల్పోతే ఎంత బాధ ఉంటుందో నాకు తెలుసునని మీరు ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు త్యాగాలు చేశారనీ, మీ త్యాగాలకు ఎవరు వెల కట్టలేరనీ అన్నారు. మీతో కలిసి భోజనాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. నిర్వాసితుల సమస్యల కోసం ప్రతి మంగళ వారం జిల్లా కలెక్టర్ మూడు గంటలు కార్యాలయంలో ఉంటారని నిర్వాసితుల తమ సమస్యల పరిష్కారాని వినతులు తీసుకుంటారని అన్నారు.అనంతరం భారీ ఎత్తున తరలివచ్చిన నిర్వాసితులతో కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ముంపు గ్రామాల ప్రజల తో పాటు, స్థానిక నాయకులతో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్యంత్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, అశోక్ యాదవ్,నిత్యానందం, మీనాజ్, బుక్క వెంకటేశం, అశోక్ గౌడ్, రామాంజనేయులు, గుండు చంద్ర మౌళి, తదితరులు పాల్గొన్నారు.



# నిర్విరామ కృషితోనే సమాజ చైతన్యం

**- కవులు రచయితల డైరెక్టరీ ఆవిష్కరణలో జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి**














**పాలమూరు మేజర్ న్యూస్:** కవులు,రచయితలు, కళాకారుల నిర్విరామ కృషితోనే సమాజం చైతన్యవంతం అవుతుందని సీనియర్ న్యాయవాది, జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు వల్లపు రెడ్డి మనోహర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రచనలు చేయడం, చదవడం తగ్గిపోతున్న నేటి రోజుల్లో కవులు, కళాకారులు, రచయితలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో ఆదివారం వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన కవులు రచయితల డైరెక్టరీ ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవులందరికి అవకాశం కల్పించేలా కార్యక్రమాలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాహితీ చేస్తున్న సాహిత్య కార్యక్రమాలు, కవుల డైరెక్టరీ ని రూపొందించడంలో ప్రతినిధుల కృషి ని కొనియాడి అభినందించారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన మాట్లాడుతూ కవులు కళాకారులను చైతన్యం చేసేందుకే తమ సంస్థ పనిచేస్తుందని, కవులందరిని, వారి రచనలను ప్రోత్సహించాలని, సమాజం గుర్తించేలా చేయాలని ఉద్దేశంతో డైరెక్టరీ తీసుకొచ్చామని, భవిష్యత్తులో కళాకారుల డైరెక్టరీ కూడా తెస్తామన్నారు. పదేళ్లుగా సాహిత్య కార్యక్రమాలు జరుపుతున్నామని, జిల్లా ప్రాముఖ్యతలను, కవుల పరిచయం తో పాటు అవార్డులు, రచనలను సైతం డైరెక్టరీలో పొందుపరచామని, భవిష్యత్తులోనూ తాము చేసే కార్యక్రమాలకు కవులందరూ సహకరించాలని తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్ కోరారు. చిన్నారి మేఘన శంభో శివ శంభో పాటకు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి, తెలంగాణ సాహితీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రచార కార్యదర్శులు, సభ్యులు



బాడేపల్లి వెంకటయ్య గౌడ్, కొప్పోలు యాదయ్య,ప్రమోద్ కుమార్, కాళిదాసు, దేవదానం, జానజ్వల, రావూరి వనజ, శ్రీనివాస చారి,పరిమల్, సత్యవతి, శాంతా రెడ్డి, రాం చందర్, ముస్తఫా పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
4 ఆగష్టు 2025

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రామస్వామి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి



పాలమూరు మేజర్ న్యూస్: మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని ఏనుగొండ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుపటి రామస్వామి నూతన గృహప్రవేశానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రామస్వామి కి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు గుండా మనోహర్ పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** మైసమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లోని ఏనుగొండ లో కొలువైన మైసమ్మ అమ్మ వారిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు మల్లెపోగు శ్రీనివాసులు, గుండా మనోహర్, కిరణ్ కుమార్, రామస్వామి, పురుషోత్తం పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో ఆదివారం రోజున స్నేహితుల దినోత్సవ సందర్భంగా రెండు దశాబ్దాలుగా స్నేహితులుగా ఒకరికి ఒకరు సానుకూలంగా ఉంటూ అలుపెరుగని వారి జీవితంలో మరొక స్నేహితుల దినోత్సవన్నీ జరుపుకుంటూ ఆనందంగా గడపడానికి ఈ సిల్వర్ జూబ్లీ స్నేహితుల దినోత్స అట్టహాసంగా నిర్వహించుకున్నారు. ఆదివారం రోజున వారు గడిపిన పాఠశాలలో కేక్ కట్ చేసుకుని వారి కుమారులతో చిన్నారులతో ఆనందంగా గడిపారు. ఒకరినొకరు కేకులు తినిపించుకుంటూ వారి చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇలాగే వారి శేష జీవితం వరకు స్నేహాన్ని నమ్మకంగా బలంగా ఎన్ని ఆటంకాలు వచ్చినా మా స్నేహాన్ని మాత్రం వీడమని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో 1999వ బ్యాచ్ విద్యార్థులు ఆనంద్, తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాతో పాటు జైలుశిక్ష తప్పదని ఎస్ఐ విక్రమ్ పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుందని,మద్యం సేవించి వాహనం నడపటం వలన ప్రమాదాల బారిన పడిన కుటుంబ పరంగా,ఆర్థికపరంగా నష్టపోతారని,ఎవరైనా మద్యం సేవించి వాహనాలున డిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని,ఆయన హెచ్చరించారు.

## కిసాన్ సంఘ్ సమావేశం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ కమిటీ సమావేశం మండల పరిధిలోని అమ్మాపురంలో సంఘ్ మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న యూరియా,విత్తనాలు,ఇతర సమస్యల గురించి చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ్ గ్రామ కార్యదర్శి భీమయ్య,గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి..

**- బలవంతపు భూసేకరణ ఆపాలని రాస్తారోకో**
**- భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి**
**- సంఘీభావం తెలిపిన అఖిలపక్ష నాయకులు**



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించే వరకు ఆందోళనలు, ధర్నాలు కొనసాగిస్తామని నిర్వాసితుల జిల్లా సంఘం అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, అధ్యక్షులు ధర్మరాజు గౌడ్, సంఘం జిల్లా నాయకులు ఎం గోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో చెక్ పోస్ట్ చౌరస్తాలో అఖిలపక్ష నాయకులు, రైతులు, భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సింగిల్ విండో అధ్యక్షులు ఎం బాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నారాయణరెడ్డి, భాజాపా మాజీ సర్పంచ్ ఎం భాస్కర్ ,మాజీ ఎంపీటీసీ దొబ్బలి హనుమంతు, కృష్ణయ్య గౌడ్, బిఆర్ఎస్ మాజీ జడ్పిటిసి అరవింద్ కుమార్, ఎంఐఎం నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని జిల్లాలో 1957.39 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరిస్తుందని రైతులు తమ సాగు భూమిని ఈ ప్రాజెక్టులో కోల్పోతున్నారని మా జిల్లాలో ప్రాజెక్టు చేపడుతున్నందుకు ఒకవైపు సంతోషంగా ఉంది.మా భూములు కోల్పోతున్నామని ఆందోళనగా ఉందన్నారు తప్పనిసరి పరిస్థితుల్లో మా జిల్లా అభివృద్ధి కొరకు రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధపడినామని వారి పట్ల అన్యాయంగా వ్యవహరిస్తూ భూములు కోల్పోతున్న రైతులకు ప్రకటించిన పరిహారం ఎకరాకు 14 లక్షలు మాత్రమే ఇస్తామని రైతులను భయపెట్టి భూములను తీసుకోవడం రైతులను రోడ్డుపాలు చేయడం తప్ప మరొకటి కాదన్నారు ప్రభుత్వం పునరాలోచించుకొని బయట మార్కెట్ ధరను పరిగణనలో తీసుకొని ఎకరం 50 లక్షలు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు రైతులందరూ కలిసి నిర్వాసితుల కమిటీని ఏర్పాటు చేసుకుని గత 15 రోజులుగా అనేక రూపాల్లో నిరసనలు తెలియజేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.15 రోజులైనా ప్రభుత్వం స్పందించకపోవడంతో మా ఉద్యమాన్ని మరింత ఉధృతంగా పట్టుదలతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను స్వయంగా ప్రకటించిన తక్షణమే వాస్తవ పరిహార నిర్ధారణ కొరకు ఒక కమిషన్ ఏర్పాటు చేయాలి.కమిషన్ నిర్ధారించిన బేసిక్ ధరకు 2013 చట్టాన్ని అమలు చేయాలని కోరారు భూముల బేసిక్ ధర నిర్ణయించుటకు న్యాయమూర్తి నాయకత్వంలో కమిటీ ఏర్పాటు చేయాలి బలవంతపు భూసేకరణ ఆపాలి భూసేకరణ కంటే ముందే భూములు కోల్పోతున్న రైతులు రికార్డులను సరి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కే గోవిందప్ప, మచందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డాక్టర్ రఘు గౌడ్ ,అనిల్ కుమార్, అఖిలపక్ష నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగాసన పోటీలలో విద్యార్థుల ప్రతిభ




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు హైస్కూల్లో నిర్వహించినటువంటి యోగాసనా పోటీలలోవిద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి వివిధ రకాల ఈవెంట్లలో విజేతలుగా నిర్ణయింపబడ్డారు. వీరిని ఈ నెల చివరి వారం లో %యూా% నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి యోగాసన పోటీల కి ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాదం నరేందర్ గారు యోగా గురువు శివానంద స్వామి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆర్గనైజర్స్, యోగ టీచర్స్, జడ్జెస్ అయినటువంటి శివప్రసాద్, శంకర్ గౌడ్, శివకుమార్, సునంద, సాగర్, యాదగిరిరావు, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇండ్లు లేని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మక్తల్ పట్టణంలో 15 కోట్ల రూపాయలతో 300 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా ఇప్పటికే పలుచోట్ల బేస్ మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు వారి అకౌంట్లలో జమ అయ్యాయి. ఆదివారం ఫస్ట్ వార్డు వినాయక నగర్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ ఆధ్వర్యంలో ఇతర నాయకులు కలిసి లక్ష రూపాయలు జమ అయిన వారిని కలవగా లబ్ధిదారులు పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి లకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ముఖ్యంగా మక్తల్ పట్టణవాసి, స్థానికుడైన మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో 300 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, వాకిటి శ్రీహరి చూపిన చొరవకు తాము జీవితాంతం ఎంత సేవ చేసినా ఆయన రుణం తీర్చుకోలేమని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి నారాయణ, చంద్రశేఖర్ గౌడ్, విశ్వనాథ్, అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, బోయ వెంకటేష్, మిస్కిన్ నాగరాజు, బహదూర్, శేఖర్, కల్లూరి గోవర్ధన్, భాస్కర్, అఫ్రోజ్, ఈసరి రమేష్, దండు ఆనంద్, వెంకట్ రెడ్డి, రాము, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీసీ కుంటకు ఎమ్మెల్యే జిఎంఆర్ రాక



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మండల కేంద్రానికి రానున్నారని మండల తహసిల్దార్ కె .ఎల్లన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ,కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తహసిల్దార్ తెలిపారు .కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు 62 మంది లబ్ధిదారులు, కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులు 571 రేషన్ కార్డులో కొత్త పేర్లు చేర్పించినవి 1993 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు కావున కల్యాణ లక్ష్మి షాది ముబారక్ ముబారక్ నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు హాజరుకావాలని తహసిల్దార్ కోరారు.

# బైకు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు





**రేవల్లి మేజర్ న్యూస్ :** బంధువుల దశదిన కర్మకు వస్తుండగా, బైకు అదుపుతప్పి కింద పడడంతో వ్యక్తి కి కన్ను,కాళ్లు,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. రేవల్లి 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం సల్కర్ పేట గ్రామానికి చెందిన సుధాకర్ (45) అనే వ్యక్తి ఆదివారం రేవల్లి మండలం కేశంపేట గ్రామంలోని తన బంధువు మండ్ల నరసింహ దశదిన కర్మకు వస్తుండగా, పాత తాండ సమీపంలో ప్రమాదవశత్తు బైకు అదుపుతప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో సుధాకర్ కు ఎడమ కన్ను, కాళ్లు చేతులు తీవ్రగాయాలయ్యాయి. సమీపంలో ఉన్న పొలల రైతులు వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో,వారు వచ్చి క్షతగాత్రుడిని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 టెక్నీషియన్ రిజ్వాన్, పైలెట్ లోకేష్ తెలిపారు.

## ప్రభాకర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న రాజనగరం రాజేష్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ రీజియన్ లోని వివిధ డిపోలలో మెకానిక్ గా ఉత్తమ సేవలందించి ఆర్టీసీలో ఉత్తమ మెకానిక్ గా అవార్డులు అందుకుని రిటైర్మెంట్ అవుతున్న ఈగపూరి ప్రభాకర్ రెడ్డి ఆర్టీసీలో మెకానికల్ గా ఎన్నో సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన రాజనగరం రాజేష్ ఈ సందర్భంగా రాజనగరం రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ అభివృద్ధికి సేవలు అందించి ఉత్తమ మెకానిక్ గా ఆర్టీసీ ఎం డి సజ్జనర్ ద్వార ఉత్తమ అవార్డు పొందడం జరిగింది. ఆయన సేవలు రీజియన్ లోని అనేక డిపోలలో 34 సంవత్సరాలు ఆర్టీసీలో మెకానిక్ గా సేవలు అందించి ప్రజా రవాణా కు ఎంతో కృషి చేసి ప్రస్తుతం వనపర్తి డిపో నందు మెకానిక్ గా పదవి విరమణ పొందుతున్న ఈగపూరి ప్రభాకర్ రెడ్డికి వనపర్తి డిపోలోని కార్మికులు మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు వారి సేవలను కొనియాడుతూ వారి సేవలు ఆర్టీసీలో చిరస్మరణీయమని తోటి కార్మికులతో స్నేహపూర్వకంగా ఉంటూ మెకానిక్ గా ఎన్నో సేవలను అందించి నేడు వారు ఉద్యోగ రీత్యా వారి యొక్క పదవి విరమణ ఆర్టీసీ సంస్థకు తీరని లోటుగా వారి సేవలను గుర్తు చేసుకుని వారు ఉద్యోగ విరమణ తర్వాత మిగిలిన కాలాన్ని సుఖ సంతోషలతో కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆయురారోగ్యాలతో మెలగాలని వారు శేషజీవితంలో సంతోషాన్ని పొందుతూ సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం అయ్యి సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్టిసి కార్మికులు కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది మెకానిక్ లు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** ఈనెల 7న గోవా రాష్ట్రంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ స్టేడియంలో జరిగే ఓబీసీ 10వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ఓబీసీ సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ కోరారు. ఆదివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వేణు గౌడ్ తో కలిసి మహాసభ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేమెంతో మాకంతా వాటా కావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. పార్టీలకతీతంగా బీసీలు ఐక్యంగా జాతీయ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీను, గోపాల్, సత్యం, అంజి, హరి, నర్సింలు, దస్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం టీ, పచ్చళ్ళు షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట దగ్గర చెప్పు సరు బెల్లం టి మరియు పచ్చళు ్ళ షాపు ప్రారంభోత్సవంలో వనపర్తి జిల్లా ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు. చెప్పు సరూ కంపెనీ వారు పెట్టిన ఈ బెల్లం టీ మరియు పచ్చళ్ళు మనిషి ఆరోగ్యానికి మంచివని అందరూ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు. బెల్లం టి మరియు పచ్చళ్లను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యజమాని వి మూర్తి బంధువులు, మరియు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు గోకం భాస్కర్, గౌనీకాడి యాదయ్య, కేబీ నరసింహ, రిటైర్డ్ %+ ఎ వీ% సత్యనారాయణ, శ్రీహరి ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులందరు ఒకచోట చేరుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకుని ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. మిత్రమండలి ద్వారా ప్రజలకు ఉపయోగపడే రక్తదానం, సమాజానికి ఉపయోగపడే ఇతర సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేయాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షులు కే శ్రీనివాస్, మిత్ర బృందం సి గోవిందరావు, ఎస్ కిరణ్ కుమార్, కె వెంకటేష్, వై శ్రీనివాస్, పి శ్రీనివాస్, జి వెంకటయ్య, జి వసంత్ కుమార్, టి నరేష్ కిరణ్ ఎన్ వెంకటయ్య , గ్ఘరు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వరినాట్లు... బిజీ బిజీగా రైతన్నలు...

**- మండల వ్యాప్తంగా 20వేల ఎకరాలలో సాగు**

**- రైతులు సన్నారకంపై మక్కువ**



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాలలో వర్షాకాలం(ఖరీఫ్)పంటగా వరినాట్లు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి.మండల వ్యాప్తంగా దాదాపు 20వేల ఎకరాలలో వరిని సాగు చేస్తున్నట్లు సమాచారం.వర్షాధార పంటలైన జొన్న,మొక్కజొన్న,ప్రత్తి,కంది,రాగులు,ఆముదాలు తదితర పంటల కన్నా ఎక్కువ విస్తీర్ణంలో వరిని సాగు చేస్తున్నారు.సన్న రకం వరి ధాన్యానికి ధర పెరగడంతో పాటు అధిక దిగుబడి వస్తున్నందుకు రైతులు ఇతర పంటల కన్నా,తక్కువ శ్రమ ఎక్కువ ఆదాయాన్నిచ్చే పంటగా వరిపై మక్కువ చూపిస్తున్నారు.గత సంవత్సరం మండల వ్యాప్తంగా దాదాపు16-18వేల ఎకరాలలో వరిని ఖరీఫ్ పంట సాగు చేశారని,ఇటీవల కురిసిన వర్షాలకు19-20వేల ఎకరాలలో వరి సాగయ్యే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు.కాగా వరినాట్ల సీజన్ కావడం వల్ల కూలీల కొరత కూడా రైతన్నలను బాగా వేధిస్తున్నట్లు,నాట్లు వేయడానికి మహిళలు ఎకరానికి రూ.6-7వేలు తీసుకుంటున్నారని,సాగు విస్తీర్ణం పెరగడంతో అవసరమైన కూలీలు లభించక చుట్టుపక్కల దూర గ్రామాల నుండి మహిళా కూలీలను తెచ్చుకోవాల్సి వస్తుందని,గతంతో పోలిస్తే కూలీల ధరలు,పంట సాగుకు అవసరమయ్యే ఇతర ఖర్చులు ఎక్కువయ్యాయని,రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించండి ఆరోగ్యంగా జీవించండి

**- శ్రీ మఠం శివశ్రీ మంజునాథ స్వామి**




**ఐజ మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడితే ఎంత అనుకూలంగా ఎంత ఆరోగ్యంగా ఉంటారో అలాగే పర్యావరణం నాశనం చేస్తే వినాశనాలు చూడవలసి వస్తుందని పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని అప్పుడే భూమిపై సకల జీవరాసులు ఆరోగ్యంగా జీవించగలుగుతాయని శివ శ్రీ మంజునాథ స్వామి అన్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ సరిహద్దు గ్రామమైన కర్ణాటక రాష్ట్ర ఇడపనూరు గ్రామంలో నిరంతర ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా భక్తులకు శ్రీ మఠం శివశ్రీ మంజునాథ స్వామి వారు జ్ఞానోపదేశం చేశారు. భూమిపై సకల చరాచర జీవరాశులకు జీవించడానికి భగవంతుడు అవకాశం కల్పించాడు. ప్రతి మనిషి పర్యావరణాన్ని చెట్లను ప్రేమించగలిగితే, సృష్టి ప్రతి సృష్టి జరుగుతుంది. అప్పుడే భూమిపై మానవాళి మనుగడ సాధ్యమవుతుంది. పూర్వం పెద్దలు, అన్నిటినీ మితంగా వాడేవారు. ఇప్పుడున్న యువత, ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించి, సృష్టిలో భగవంతుడు ప్రసాదించిన ప్రతి జీవాన్ని, కాపాడే బాధ్యత ఇప్పుడున్న ప్రజలందరికీ ఉంది, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి మనిషి జీవనం కొనసాగించాలని, అప్పుడే ఈ మానవాళి భూమిపై మనగడ సాగించగలుగుతుందని భక్తుల కు ఆధ్యాత్మిక ఉపదేశాన్ని అందించారు. అనంతరం వారు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన స్వామివారు ఆ తరువాత పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పక్క రాష్ట్ర ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలు జోగులాంబ గద్వాల జిల్లా భక్తాదులు, కర్ణాటక సంబంధించిన భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## న్యాయమైన పరిహారం ఇవ్వాలి,లేదంటే న్యాయ పోరాటం - బిజెపి నేత నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట బికొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని లేకపోతే న్యాయ పోరాటం చేస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావునామాజీ స్పష్టం చేశారు.ఆదివారం పెరపళ్ల గ్రామానికి చెందిన 69జి ఓ ఎత్తిపోతల పథకం భూసేకరణ నష్టపరిహారం కై బాధితులు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి నీ ఆదివారం నారాయణపేట లోని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రైతుల పరిహారం విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారనీ అన్నారు.ఉమ్మడి జిల్లాలోని లగచర్ల లో ఫార్మా కంపెనీ కోసం భూములు సేకరించి అక్కడ ఎకరాకు 23 లక్షల పరిహారం ఇచ్చి నారాయణపేట లో మాత్రం శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారం కోసం రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వస్తుంటే ప్రభుత్వం మాత్రం అరకొరగా ఎకరాకు 14 లక్షల పరిహారం ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదనీ అన్నారు.న్యాయమైన పరిహారం ఇచ్చి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే ఎత్తిపోతల పనులకు ఆటంకం జరగకుండానే న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.అందరికీ సమాన నష్టపరిహారం అందేలా తోడ్పడుతానని రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ నాయకులు నందు నామాజి బి కే ఎస్ నాయకుడు మల్లప్పా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ తెలంగాణ కృషి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు, ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు తరచుగా నిర్వహిస్తూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలోని పీఆర్టీయూ తెలంగాణ ప్రభుత్వానికి సరిఅయిన సూచనలు చేస్తూ తెలంగాణా ప్రభుత్వ విద్యా వ్యవస్థను, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ తెలంగాణ కీలక భూమిక పోషిస్తుందని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి జిల్లా నుండి ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్, గోనెల శ్రీధర్, రామచందర్ రాథోడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, ప్రధానకార్యదర్శి రమాకాంత్ లతో కలసి జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యలను రాష్ట్ర స్థాయిలో చర్చించి వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పీఆర్టీయూ తెలంగాణ సంఘానికి చెందిన రాష్ట్ర, జిల్లా మరియు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ టి ఎఫ్ ఐ రజతోత్సవ పతాకావిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్టీఎఫ్ఐ రజతోత్సవ పతాకావిష్కరణను ఆదివారం స్థానిక మహబూబ్ నగర్ లోని యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని టియస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి, మాజీ ఎస్.టి.ఎఫ్. ఐ. జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎన్. కిష్టయ్య, ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య ఉమ్మడి జాబితాలో ఉండాలని,ఆయా రాష్ట్రాల పరిస్థితులు,అలవాట్లు మాండలికాల ద్వారా శాస్త్రీయ వైఖరులు అభివృద్ధి చెందేలా ఉండాలన్నారు.నూతన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయాలని, ఆదాయ పన్ను స్లాబు రేట్లు సవరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్,ఎన్.వెంకటేష్, ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, జిల్లా కార్యదర్శులు ఎం.వేణుగోపాల్, ఎం.శ్రీనివాసులు, అజయ్, హేమంత్ కుమార్, కిష్ట్యానాయక్, సుదర్శన్, జయంతి పాల్గొన్నారు.

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన సేవకుల బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం మూడు వేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా ఆదివారం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ ఖాజ, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు ఏకాంబరం, శేఖర్, శంకర్, రామస్వామి, తదితరులు ఉన్నారు.

### స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం స్నేహి తుల దినోత్సవం సందర్భంగా స్నేహ మిత్ర మండలి ఆధ్వ ర్యంలో స్నేహితుల దినోత్స వం ఘనంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా మిత్రులం దరూ ఒకచోట చేరుకుని సంబరాలు జరుపుకున్నా రు. మితాయిలు తినిపించు కుని ఒకరికొకరు శుభాకాం క్షలు తెలుపుకున్నారు. మిత్ర మండలి ద్వారా ప్రజలకు ఉపయోగపడే రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని నిర్ణయిం చారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,సభ్యు లు డి. మల్లేష్, సిద్ది వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య, గుత్తి రమేష్, సై దప్ప, వకిల్ ప్రశాంత్,గోపాల కృష్ణ, రాము లైబ్రరీ, బాలకిషన్, బాస్ పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ మల్లయ్య మాతృమూర్తి వియోగం నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాయవరం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లయ్య మాతృమూర్తి శాగొండ బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. రాయవరంలోని మల్లయ్య స్వగృహానికి విచ్చేసి బాలమ్మ పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం నుంచి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట వెంట నివాళులు అర్పించిన వారిలో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, సత్రం రాజు, సూరాపురం తిరుపతయ్య, చెన్నయ్య తదితరులు ఉన్నారు. అంతకుముందు బాలమ్మ పార్థివ దేహం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, ఉల్లంగొండ్ల రాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, షఫీ, తేజ గౌడ్, తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, సామాజిక కార్యకర్త బాలాజీ, డైరెక్టర్ శంకర్ తదితరులు ఉన్నారు.

## పత్తాలేని ప్రత్యేక అధికారులు అస్తవ్యస్తంగా గ్రామాలు



ఆస్పత్రి ప్రధాన రహదారి పక్కన వ్యర్థ పదార్థాలతో కూడిన పెంటకుప్ప



చెంచు స్కీమ్ కాలనీలో రెండవ అంగన్వాడి కేంద్రం వద్ద అద్వాన పరిస్థితి



రోడ్డుపై నిలిచి ఉన్న మురుగునీరు

**- నీళ్లు నిలిచి మురికి కూపాలు- దోమలకు ఉధృతికి ఆవాసాలు**

**- రోడ్లపైనే మురికి నీరు- కాలనీలో అద్వాన్న పరిస్థితి**

**లింగాల మేజర్ న్యూస్:** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారిందని సమస్యలు ఏ అధికారి పట్టించుకోవడం లేదని వివిధ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్పంచులు పదవీ కాలం ముగిసిన నాటి నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. కానీ ఆ ప్రత్యేక అధికారులు గ్రామానికి సందర్శించి సమస్యలు పరిష్కరించిన దాఖలాలు ఎక్కడ లేవు. పేరుకే ప్రత్యేక అధికారులు గ్రామాల్లో ఏ వీధిలో ఏ సమస్య ఏర్పడిందో వారికి తెలియదు. అంతా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ముందుండి సమస్యను పరిష్కరించే దిశగా చుస్తున్నారు. కాని నిధులు లేక పనులు చేయలేక పంచాయతీ కార్యదర్శులు నీళ్లు నమ్ములుతున్నారు. గ్రామాల్లో ఎవరైనా సమస్యపై ప్రశ్నిస్తే వారికి సమాధానం చెప్పలేక కార్యదర్శిలు తడబడి పోతున్నారు.

**అధ్వాన్నంగా గ్రామాలు:** మండల పరిధిలో 23 గ్రామపంచాయతీల పరిధిలోని 31 గ్రామాలు సమస్యలకు నిలయంగా మారాయి. ప్రధానంగా కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తున్నది. గ్రామాలలో వీధిలైట్ల సమస్య చోటు చేసుకున్నది. రక్షిత మంచినీటి ట్యాంకుల సరైన పర్యవేక్షణ లేకపోవడం గేట్ వాల్ సమస్య, పైప్ లైన్లో లీకేజీలతో తాగునీరు కలుషితమవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపనలున్నాయి. తాగునీటి క్లోరినేషన్ను చేయకపోవడంతో నీరు స్వచ్ఛత కోల్పోయి కలుషిత నీరు తాగడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మారుమూల పల్లెల్లో అక్కడక్కడ త్రాగునీటి సమస్య కూడా నెలకొంది. గ్రామాల్లో సరైన అంతర్గత రోడ్లు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఇండ్ల మధ్యనే చెత్త చెదారం, పెంటకుప్పలతో చిత్తడిగా మారాయి. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరిగి మురుగు నీరుతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారాయి. పెంట కుప్పలు, మురుగునీల దుర్గంధము భరించలేక పోతున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు. రోడ్లపైనే మురుగునీరు పారుతుండడం, ఇండ్ల మధ్యన మురుగునీరు నిల్వ ఉండడంతో దోమల ఉధృతికి కారణం అవుతున్నాయి. దోమల బెడతతో పాటు మురుగు దుర్వాసనతో ఇబ్బందులు పడుకున్నట్లు గ్రామాల ప్రజలు వాపోయారు. మురుగునీరు వర్షపు నీరు నిల్వ ఉండడంతో మురికికుపాలుగా మారి దోమల గుడ్లు పెడుతూ మరింత వృద్ధి చెందుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కాలనీలో దోమల నివారణకు చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. పెంట కుప్పలు పేరుకపోవడం, పిచ్చి మొక్కల ఏపుగా పెరగడంతో విష సర్పాలు రోడ్లపై తిరుగుతూ ఇంట్లోకి చొరబడుతుండడంతో ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నట్లు వాపోయారు. ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేవు. పేరుకే ప్రత్యేక అధికారులు గ్రామానికి వారానికి ఒకసారి వెళ్లిన పాపాన పోలేదు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిన అధికారులు నిధుల కొరత అంటూ దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని ప్రజలు విమర్శించారు. లింగాలలోని చెంచు స్కీమ్ కాలనీ అంగన్వాడి కేంద్రం-2 పరిసరాల్లో నీరు నిలుచి మురికికూపంగా తయారవుతోంది. ఆ అంగన్ వాడి కేంద్రం వద్ద మురుగునీరు నిలువ ఉండడంతో పిల్లల పంపించడానికి తల్లిదండ్రులు జంకుతున్నారు. అంగన్వాడి కేంద్రం-2 ముందు ప్రధాన రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తూ అక్కడక్కడ గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో పాదచారులు, వాహనదారులు అతి కష్టం మీద వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్న అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు వాపోయారు. లింగాల ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారి పక్కన వ్యర్థ పదార్థాలతో పెద్ద పెద్ద పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. పెంటకులపై పందులు, కుక్కలు తిరగాడుతుండంతో పరిసర ప్రాంతాలు దుర్గంధపరితంగా మారాయి. దాంతోపాటు మురుగునీరు దుర్వాసనతో ఇంట్లో ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని, దోమల ఉధృతి పెరిగి విష జ్వరాలకు కారణం అవుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామపంచాయతీలో సమస్యలు జటిలంగా మారాయి. గ్రామాల్లో సర్పంచ్లు ఉంటేనే సమస్యలు తీరుతాయని ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన అధ్వాన్నంగా మారిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. త్వరలో గ్రామాలలో సర్పంచులు ఏర్పడితేనే సమస్యలు, ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను త్వరితగతిన నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు ఎంతవరకు పరిష్కారానికి నోచుకుంటున్నాయో జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు సర్వత్వ విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.





చంద్రశేఖర్, మండలాభివృద్ధి అధికారి,లింగాల

**పనిచేయని అధికారులపై చర్యలు తప్పవు :** గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. ప్రత్యేక అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించే దిశగా చూస్తున్నారు. అలా పనిచేయని ప్రత్యేక అధికారుల గూర్చి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతాం. ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధిపై మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం. గ్రామాలలో పారిశుద్ధ్య లోపం జరగకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. గ్రామాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరంగా చర్యలు తప్పవు. చంద్రశేఖర్, మండలాభివృద్ధి అధికారి

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా మిత్రుడికి ఆర్థిక సహాయం

**కోడేరు, మేజర్ న్యూస్:** 30 సంవత్సరాల క్రితం కోడేరు జడ్పీహచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి వరకు 1994 బి95 బ్యాచ్ లో చదివిన తోటి మిత్రుడైన నాగేశ్వర్ కి పూర్వ విద్యార్థులు హాస్పిటల్ ఖర్చులకు 40 వేలు ఆర్థిక సహాయం చేశారు. నాగేశ్వర్ అనే యువకుడు పెబ్బేరు రంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలో శుక్రవారం రాత్రి విధులు నిర్వహించుకుని బైకుపై ఇంటికి వస్తుండగా ఓ వాహనం ఢీకొట్టడం తో తలకు బలమైన గాయమై హైదరాబాదులో వెల్ నెస్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా ప్రస్తుతం కోమాలో ఉన్నాడు. ప్రస్తుతం హాస్పిటల్లో ప్రతిరోజు 40 వేల రూపాయలు ఖర్చు అవుతుందని మిత్రులకు ద్వారా తెలపగా ఇట్టి విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వాట్సాప్ గ్రూప్ ద్వారా జరిగిన సంఘటన ను తోటి స్నేహితులకు తెలిపారు. మిత్రునికి హాస్పిటల్ ఖర్చు కొరకు తోటి మిత్రులు వారికి తోచినంత సహాయంతో జమ చేసిన డబ్బులు 40 వేల రూపాయలు హాస్పిటల్ దగ్గర వారి బంధువులకి స్నేహితులు అందించారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం



సహాయం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో పనిచేస్తున్న తెల్ల రాళ్ళ పల్లి గ్రామస్తులు డాక్టర్ సురేంద్ర చారి మిత్రునికి సాయం చేస్తున్న విషయం హాస్పిటల్ లో తెలిసి ఆయన కూడా 2500 ఆర్థిక సాయం చేసి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎండి ఖాజా, వీరపాగ రామరాజు, నాగలింగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పి నాగేంద్రం, గంగాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జోరుగా అక్రమ ఇసుక రవాణా

**- పట్టించుకోని అధికారులు**

**- వాహనాలను పట్టించినా చర్యలు శూన్యం**

**- అధికారుల తీరుపై రైతులు, ప్రజల మండిపాటు**





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్నది అక్రమ ఇసుక రవాణాపై అధికారులకు రైతులు సమాచారమిచ్చినా పట్టించుకోవడం లేదని, స్వయంగా వాహనాలను పట్టించినా ఫలితం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. చీకటి పడిందంటే లింగాల్ చేడు,సూరారం ,వెంకటాపూర్ వాగుల లో జేసీబీలు, ట్రాక్టర్లతో ఇసుక మాఫియా హల్‌చల్ చేస్తున్నది రాత్రికి రాత్రే వాగులను గుల్ల చేస్తున్నారు ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యల వా హనాలతో ఇసుకను సరిహద్దులు దాటిస్తున్నారు. అక్రమార్కులు అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా, పేదలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కూడా సరిపడా ఇసుకను అందించడం లేదని వాపోతున్నారు జిల్లాకేంద్రంతోపాటు, కొత్త పల్లి మద్దూరు మగానూరు తదితర మండలాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ఆయా గ్రామాల్లో ఇసుక తరలిపోవడంతో వ్యవసాయ బోరుబావులు ఎండిపోయి నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. పూర్తి ఆధారాలతో వీడియోలు, చిత్రాల ను చూయించినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్ర జలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కలెక్టర్ రెవెన్యూ, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు.కానీ కలెక్టర్ ఆదేశాలు కూడా బేఖాతరు చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# దోస్త్ మేరా దోస్త్



**మల్దకల్ మేజర్ న్యూస్:** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా, ఈ ప్రపంచంలో ఎవరైనా ఈ మాటల్ని వింటే పులకించి పోవాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఆదివారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు జ్యోతి, ఆనంది, పి మనిషా, సుమాంజలి ఫ్రెండ్షిప్ బ్యాన్స్ ఒకరికొకరు చేతికి కట్టుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అది స్నేహం గొప్పతనం. స్నేహానికి కులం, మతం, ప్రాంతం, భాష, లింగ బెదలేవి ఉండవు. ఉన్నదంతా ప్రాణానికి ప్రాణంగా ప్రేమించడమే. దోస్తు అంటే వీడే రా అనిపించేంత బంధం. మరి దోస్త్ మేర దోస్త్ తుహై మేరీ జాన్... స్నేహమనే మాటల్లో చేరో అక్షరం మనం, అనుకునేంత గొప్ప దోస్తులు మీ జీవితంలో ఉన్నారా? మరి ఇంకెందుకు ఆలస్యం అలాంటి నిజమైన స్నేహితుడితో సంతోష్ క్షణాలను మళ్లీ గుర్తు చేసుకోండి అన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి: భరత్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేంద్ర గౌడ్**

**మల్దకల్ మేజర్ న్యూస్:** బిజెపి పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు ఎంపీ డీకే అరుణ సూచన మేరకు బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్, బిజెపి జిల్లా ఇన్చార్జి డీకే స్నిగ్ధా రెడ్డి పాల్గొని, మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో ఆదివారం ఇంటింటి తిరుగుతూ మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు అధిక నిధులు మంజూరు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలోని సీసీ రోడ్లు, మురు కాలువల నిర్మాణం, ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు, హై మస్ట్ లైట్లు, వీధి దీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయన్నారు. ఈ



కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శివారెడ్డి, బండల వెంకట్ రాములు, బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు తిమ్మారెడ్డి, రామాంజనేయులు,జయశ్రీ, కిషోర్,వీరన్న గౌడ్,దర్శిల్లి, ప్రతాప్, గోకరన్న,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శకులు గురువులు

## విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**లింగాల, మేజర్ న్యూస్:** సమాజానికి మార్గదర్శకులు గురువులని, వారి స్ఫూర్తితో నడుచుకోవడం వల్లనే తనతో పాటు ఎంతోమంది వివిధ రంగాలలో స్థిరపడి సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్నామని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన లింగాల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. పాఠశాల ఆవరణలో 16 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు గుర్తుపట్టుకొని ఆత్మీయతను పంచుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలు, విలువలు అంతరించిపోతున్న సందర్భంగా 16ఏళ్ల తర్వాత ఒక చోట కలుసుకొని ప్రేమానురాగాలను పంచుకోవడం మానవ విలువలను కాపాడుకోవడానికి చేస్తున్న కృషి గొప్పదని కొనియాడారు. చదువుకోవడం వల్లనే మార్పు వస్తుందని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని తమకు చిన్నతనంలోనే ఉపాధ్యాయులు చెప్పేవారని గుర్తు చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, దేశభక్తి , సామాజిక స్పృహ కలిగించే అంశాలపై చక్కటి అవగాహన కల్పించి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుల చేసిన సేవల చిరస్మరణీయమని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి



పవిత్రమైనదని చదువుకొని వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో వృత్తులలో ఉన్నతమైన స్థానంలో గౌరవంగా ఉండటానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని తన జీవితమే నిదర్శమని, గురువుల ద్వారా క్రమశిక్షణ అలవర్చుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకోవడం ద్వారా మెడిసిన్ పూర్తి చేసి డాక్టర్ అయ్యానని ప్రజల ఆధార అభిమానాలతో రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజాసేవ చేస్తున్నానని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన అలనాటి గురువులైన గజేంద్ర శ్రీనివాస్, రాంచంద్రయ్య, తిరుపతిరెడ్డి,స్వామి, మహేశ్వరి, శ్రీను, వెంకట స్వామి లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేసి గురువులతో ఆశీర్వాదాలు పొందారు. ఎమ్మెల్యే వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పూజారి భాస్కర్, శ్రీనివాస్, క్రాంతి ,అనిల్ ,శ్రవణ్, శివ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రిమిసంహారకర మందులు పిచికారి చేసే డ్రోన్ సద్వినియోగం చేసుకోండి: మాజీ సర్పంచ్ బి. జయరాముడు

**మల్దకల్ మేజర్ న్యూస్:** రైతులు ప్రతి ఒక్కరూ డ్రోన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంట గ్రామం చెందిన మాజీ సర్పంచ్ బి. జయరాముడు అన్నారు. ఆదివారం బిజ్వారం గ్రామంలో డ్రోన్ దాని ఉపయోగం గురించి రైతులకు వివరిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషన్ డ్రోన్స్ మాజీ సర్పంచ్ జయరాముడు ఎరువులను చల్లే డ్రోన్స్ ను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ డ్రోన్స్ వలన చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. డ్రోన్స్ తో మందులు పిచికారి చేస్తే క్రిమి సంహారక మందులు ఆదా అవుతాయన్నారు. వర్షాలు పడినప్పుడు మందులు పిచికారి చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని డ్రోన్స్ రావడంతో ఇప్పుడు చాలా సులభతరమైందన్నారు. వరి పంట, శనిగ





పంట, వేరుశనగ, మొక్కజొన్న, ఆముదాం, పత్తి, మిరప, కందులు పంటకు ఎరువులు చల్లెందుకు తాటికుంట గ్రామంలో డ్రోన్లు అందుబాటులో ఉంది. ౧-ప్రత్యేకతలు: పురుగుమందుల వృధా తగ్గి డబ్బు ఆదా అవుతుంది. డ్రోన్ పిచికారి వల్ల రైతులకు ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. డ్రోన్ వల్ల పురుగు మందు చల్లే సమయం తగ్గుతుంది సమర్ధవంతంగా పనిచేస్తుంది. ప్రతి ఒక్క రైతు ఈ డ్రోన్ ను అవసరమైతే సెల్ :9848185061,8008138467 సంప్రదించండి.

# జోరుగా వరి నాట్లు

**- కూలీలకు పెరిగిన డిమాండ్**

**- వ్యవసాయంలో పెరిగిన యంత్రాల వాడకం**

**కేటీ దొడ్డి మేజర్ న్యూస్ :** మండలంలోని రైతాంగం వ్యవసాయ పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. ఒకప్పుడు రెండు ఎద్దులతో రైతు వ్యవసాయం పనులు చేసేవారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు కాలంతో పోటీ పడుతూ వ్యవసాయ పనులు వేగంగా చేస్తున్నారు. దాంట్లో భాగంగా యంత్రాలతో వ్యవసాయం జరుగుతుంది. వరి నాట్లు మొదలుకొని పత్తి, మిరప ఇతర వ్యవసాయ పనుల్లో కూడా యంత్రాల వాడకం పెరిగింది. మరోవైపు రిజర్వాయర్ల నుంచి పంట పొలాలకు సాగునీరును అధికారులు విడుదల చేశారు. కాలువల కింద ప్రస్తుతం వరి నాట్లు జోరందుకున్నాయి. దీంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. ఒక్కో కూలి మనిషికి 500 రూపాయల నుంచి 650 రూపాయల వరకు చెల్లించి రైతులు వరి నాట్లు వేస్తున్నారు. ఇతర వ్యవసాయ పనులు చేసేందుకు రైతులకు కూలీల కొరత ఏర్పడింది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాకు చెందిన కూలీల





సహాయంతో రైతులు వ్యవసాయ పనులు చేయిస్తున్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
4 ఆగష్టు 2025

## అనకాయ పల్లి తండలోమేఘాన్న అభయ హస్తం నుండి ఆర్థిక సాయం....



**పెద్ద మందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం, అనకాయ పల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో కోతకుంట తండా కు చెందిన జాములమ్మ భర్త మొత్య అనారోగ్య సమస్యతో మరణించాడు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మాజీ ఎంపిటిసి పత్లావత్ ఆంజనేయులు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే మానవత దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబానికి మేఘాన్న అభయహస్తం ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత మెగా వైద్య శిబిరం

## డాక్టర్ మ్నెట్కర్ భరత్ కుమార్ ప్రముఖ వైద్య నిపుణులు




**ఊట్కూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మొగ్దుంపూర్ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సంకల్పంతో, అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు. ఐశ్వర్య క్లినిక్ ప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్ కుమార్,ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్న 300 ల మందికి వైద్యం, మరియు మందులు, ఉచితంగా ఇచ్చామన్నారు. కార్యక్రమంలో భాగంగా సంజీవని మెడికల్ అండ్ జనరల్ స్టోర్ వారిచే ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నారాయణ, వెంకట రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ రిషి హై స్కూల్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపిక



**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో మరికల్ మండల కేంద్రంలోని రిషి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నారాయణపేట డీఈఓ గోవిందరాజు, డీఎంహెచ్ఓ బాలాజీ, పతాంజలి అధ్యక్షులు సురేష్ కుమార్, అశోక్, మహబూబ్‌నగర్ జనరల్ సెక్రటరీ సాయికుమార్ రిషి హై స్కూల్ విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వారు మెచ్చుకుని, రిషి హై స్కూల్ శిక్షణా ప్రమాణాలను ప్రశంసించారు. విద్యార్థుల శిక్షణలో కీలక పాత్ర వహించిన రిషి హై స్కూల్ పీఈటీ ఇన్‌చార్జ్ బాలరాజ్ కృషి ప్రశంసనీయమైనదని తెలిపారు. ఆయన శ్రమ, ప్రోత్సాహం విద్యార్థుల విజయానికి పునాదిగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా రిషి హై స్కూల్ కరస్పాండెంట్ నెల్లికోండి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల పరంగా ఇది ఒక గర్వకారణమైన ఘట్టంగా పేర్కొన్నారు. విద్యార్థులకు మరింత సహకారం అందిస్తూ, రాష్ట్ర స్థాయిలోనూ రాణించేలా ప్రోత్సహం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** గత నెల 20న హైదరాబాద్ బండ్లగూడ లో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఉమెన్స్ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ 5,10,20 కిలోమీటర్ల పోటీలలో జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి 99 మంది బాలికలు, మహిళలు పాల్గొని ,క్రీడా నైపుణ్యతను క్రీడా ప్రతిభను చాటి 32 మంది జాతీయస్థాయి ఖే లో ఇండియా ఉమెన్స్ రోడ్ స్పీడ్ లో సైకిలింగ్ పోటీలకు ఎంపికైన వారిని ఆదివారం పట్టణ కేంద్రంలోని సత్యసాయి మందిరంలో బి.గోపాలం ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. బి. గోపాలం మాట్లాడుతూ... చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, బాలికలు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, వారు సాధించిన క్రీడా ప్రశంసా పత్రాలు భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో, పై చదువుల కొరకు ఉద్యోగాల కొరకు ఉపయోగపడతాయని, క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యము, సమాజంలో గౌరవము ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు మాట్లాడుతూ బి. గోపాలం రిటైర్మెంట్ అనంతరం కూడా గత పది సంవత్సరముల నుండి శిక్షణ ఉచితంగా క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తూ, రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా సొంత ఖర్చులతో ప్రోత్సహించడము అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు అమ్రేష్, రమేష్, త్రివేణి, స్వరూప, సౌమ్య, వెన్నెల, గాయత్రి, అనూష, మల్లీశ్వరి, అంకిత, సంగీత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం నేరడగం గ్రామానికి అన్యాయం చేసింది.

- జీవో రీ ఓపెన్ చేసి రీ సర్వే చేయ్యాలి
- ముప్పు లేదు సీపీఎస్ లీక్ మాత్రమే
- ప్రజలను మభ్య పెట్టిన్న మాజీ సర్పంచ్
- మాజీ ఎంపీటీసీ మౌలాలి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేరడగం గ్రామానికి తీవ్ర అన్యాయం చేసిందని మాజీ ఎంపీటీసీ మౌలాలి ఆరోపించారు. ఆదివారం మండలంలోని నేరడగం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు ఆయన మాట్లాడారు 2010 లో ఆర్ ఆర్ సెంటర్ జీవో ప్రకారం నేరడగం ముంపు గ్రామంగా సుమారు 746 కుటుంబాలకు గుర్తించి ఎస్బీబీ ఆర్ నెంబర్ లు కేటాయించదన్నారు. అంతేకాకుండా మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో సెడ్లు ఏర్పాటు జరిగింది వేరే గ్రామాల వారికి షెడ్ లో కేటాయించిన స్థలం 500 ఫీట్లు ఉండగా దానిని 450 ఫీట్లుగా మార్చి రాసుకోవడం జరిగింది అన్నారు. అశోక్ గౌడ్ ఇల్లు కూడా 4500 ఫీట్లు ఉందని రాయించుకోవడం జరిగిందని తెలిపారు. బీదవారిల్లు మోక మీద 500 స్వేర్ ఫీట్లు ఉండగా అటువంటి ఇల్లు 200 ఫీట్లుగా ఉండద%శీ% ఆశ్చర్యానికి గురిచేశారని ఆరోపించారు. ప్రభుత్వం త్రీమేన్ కమిటీని నేరేడుగం గ్రామానికి పంపించిన అధికారులు పరిశీలించి ఈ గ్రామానికి ఎటువంటి ముప్పు లేదని కాకపోతే డ్యాం ద్వారా సిపిఎస్ లీకు అవుతుందని అందుకు 74 లక్షలు మంజూరు చేస్తే సరిపోతుందని ప్రభుత్వానికి నివేదిక పంపించినారని అన్నారు. గత పాలకులు ప్రజలను రేపు వస్తుంది మాపొస్తుంది అంటూ మభ్యపెడుతూ మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జీవో ను రీ ఓపెన్ చేయించి రీ సర్వే చేయాలన్నారు. ఈ విషయంపై మంత్రి కి పలుమార్లు ముంపు గ్రామానికి సంబంధించిన కుటుంబాలకు నగదును అందజేసీ ప్రజలను ఆదుకోవాలని వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి రిసర్వే చేయిస్తానని హామీ ఇచ్చినట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజప్ప, వెంకటేష్, మల్లేష్, తాయప్ప సలీం ,మహమ్మద్ భాష, శివలింగప్ప, అంజి, చిన్న ప్ప, వాణి ,మణిగిరి, వెంకటేష్, హాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం అందించాలి...

- భూ నిర్వాసితుల నాయకులు పుంజనూర్ ఆంజనేయులు,గోవింద్ రాజ్...




**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా పరిహారం అందివ్వాలని కోరుతూ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం నాయకులు పుంజనూరు ఆంజనేయులు, సి ఆర్ గోవింద్ రాజ్ మాట్లాడుతూ... గత 20 రోజులుగా భూ నిర్వాసితులు జిల్లా కేంద్రంలో రీలే దీక్షలు చేస్తున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేసిన ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నాదని భూ నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం ఇట్లానే మొండి వైఖరితో ఉంటే భవిష్యత్తులో భూ నిర్వాసితులు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. ప్రభుత్వం ఇస్తామన్న ఎకరంకు పరిహారము 14 లక్షల రూపాయలు ఆమోదయోగ్యం కాదని ఆ డబ్బుతో మరో వంక భూమి కొనే పరిస్థితి లేదని అన్నారు. ప్రాజెక్టులకు భూములు ఇస్తున్న భూనిర్వాసితులకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. ప్రాజెక్టు కోసం తమ భూములను అప్పగిస్తున్న రైతులను కన్నీళ్లకు గురి చేయవద్దని వారిని శాశ్వత వలసదారులుగా తయారు చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ ధర నిర్ణయించెందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలని బేసిక్ ధర ప్రకారం 2013 షేకరన చట్టాన్ని అమలు చేసి భూ నిర్వాసితులను ఆదుకోవాలని కోరారు. భూ నిర్వాసితుల జిల్లా కార్యదర్శి కేశవ్ గౌడ్, రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట ప్రాంతానికి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మంచిదేనని అయితే అదే స్థాయిలో భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం ప్రాధాన్య ఇవ్వాలని బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా వారికి పరిహారం అందించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం కాట్రేపల్లి, కాచువార్, ఎర్నాగన్ పల్లి గ్రామ నాయకులు ఆంజనేయులు, భూనిర్వసితుల గ్రామ నాయకులు హనుమంతు, భూ నిర్వాసితుల సంఘం నాయకులు నరసింహులు, కృష్ణ, మాల గజలప్ప, జిలాని, నారాయణ గౌడ్ సత్యనారాయణ గౌడ్, అంజప్ప, బొంబాయి సోమన్న, అశోక్ గౌడ్, పెద్ద తమ్మ, సోమన్న, రాజు, వెంకట్ రెడ్డి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు అట్టడుగు స్థాయికి చేర్చాలి

- బిజెపి లీడర్స్ ఇంటింట ప్రచారం
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ పిలుపు



**మద్దూర్ మేజర్ న్యూస్:** కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్ట డుగు స్థాయి ప్రజలకు చేర్చాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ పిలుపునిచ్చా రు. ఆదివారం మద్దూర్ మండలం రెనివట్ల గ్రామంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మదన్ తో కలిసి గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన సాధించిన అభివృద్ధిని ప్రజ ల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని అన్నారు. ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండ గట్టి ఏ ఎన్నిక అయినా బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలనీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ల గారడీతో 6 అబద్ధాలు 66 మోసాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు రుణ మాఫి పూర్తి కాలేదు, ఏడాది అయినా రైతు బరోసా పూర్తిగా లేదని,మహా లక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నారు. అలాగే గృహజ్యోతి తో మహిళలను మోసం చేశార ని,వృద్ధులకు చేయూత అందించలేద ని,యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలి పోయిందని కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతున్నాయని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడ్డారనీ గుర్తు చేశారు. బి ఆర్ ఎస్,కాంగ్రెస్ దోచుకోవడంలో ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, అంతే కాకుండా పదేళ్లు బి ఆర్ ఎస్ కే.ట్యాక్స్ ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ ఆర్ ట్యాక్స్ చెల్లిస్తుందని,విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ప్రజలు వీరి పాలనలో భూమి, ఇళ్లు కోల్పోయారని. రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేశారని, తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సబ్ కావికాస్,సబ్ కా విశ్వాస్ నినాదంతో చేపట్టి న సంక్షేమ పథకాల ను,వక్ఫ్ బోర్డు రద్దుతో ముస్లింలకు ఏమి నష్టం లేదన్న విషయాన్ని ప్రజలకు వివ రించాలని బిజెపి గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ప్రధా ని నరేంద్రమోడీ పాకిస్తాన్ కు బుద్ధి చెప్పడమే కాకుండా ప్రపంచ దేశాల్లో ఏకాకిని చేశారని అన్నారు. కరోనా నాటి నుంచి పేదలు ఆకలితో అలమటించే పరిస్తిని దూరం చేస్తూ ఉచితంగా ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నా రని తెలిపారు. అంతే కాకుండా అనేక రంగాల్లో అభివృద్ధినీ సాధించారని,వాటిని ప్రజలకు వివరిస్తూ సంస్థగతంగా పార్టీ ని మరింత పటిష్టం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శంకర్, రెనివాట్ల మాజీ సర్పంచ్ భవాని శంకర్, మాజీ ఉప సర్పంచ్ గడ్డమీది వెంకటప్ప, బూత్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్, లక్ష్మప్ప, రాములు, కనకప్ప, నరేష్,కనకద్రి, కాశప్ప, సురేష్, సిద్ధప్ప, నర్సింలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోతాయిపల్లి చెరువు వద్ద చెత్త తొలగింపు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 03):"కంపు కొడుతున్న పోతాయిపల్లి చెరువు!" అనే శీర్షికతో ఆదివారం (ఆగస్టు 2) సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు సత్వర స్పందన చూపారు. అదే రోజు ఉదయం జెసిబి యంత్రాన్ని ఉపయోగించి చెరువు పరిసరాల్లో పడేసిన చెత్త, వ్యర్థ పదార్థాలను పూర్తిగా తొలగించారు. అనంతరం మట్టి పోసి చదును చేయించారు.


సూర్య
03 Aug 2025 · Page 8
కంపుకొడుతున్న పోతాయిపల్లి చెరువు

## సూర్య ఎఫెక్ట్

- అధికారులు రంగంలోకి జెసిబితో వ్యర్థాలు తొలగింపు
- మరోసారి చెత్త వేస్తే జరిమానా హెచ్చరిక
- సమస్య పరిష్కారంపై సంతోషం వ్యక్తం చేసిన స్థానికులు



భవిష్యత్తులో మళ్లీ చెత్త వేయకుండా జాగ్రత్త చర్యగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. చెత్త వేస్తే జరిమానా విధిస్తామని బోర్డుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. పత్రిక కథనంతో సమస్యపై స్పందించిన అధికారుల చర్యపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని వెలికి తీసిన సూర్య రిపోర్టర్ రవి గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### – మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 03): పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాడ్గుల మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్ ఆకాంక్షించారు. మండల పరిధిలోని పల్గుతాండ గ్రామపంచాయతి పడమటితాండలో ఆదివారం పెద్దమ్మ దేవతకు బోనాల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు పచ్చటితోరణాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లాలనాయక్ సందర్శించి స్థానిక నాయకులతో కలిసి పెద్దమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాండకు చెందిన మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శర్మన్ నాయక్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# సూర్యగిరి ఎల్లమ్మబోనాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు3): శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల గోడ పత్రికను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ...బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, మన ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ రెడ్డిగల్ల రత్నం,తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు జె లక్ష్మయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ రెడ్డిగల్ల సుమన్,మాజీ సర్పంచ్ బాట సురేష్,లింగం సురేష్,ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణధాతలుగా నిలవడం అభినందనీయం

### కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): రక్తదానంతో ప్రాణధాతలుగా నిలవడం అభినందనీయమని కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కొడంగల్ యువ సేన ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి న్యాయమూర్తి శ్రీరామ్, జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్, సీఐ శ్రీధర్‌రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం రోజు ప్రత్యేకతను చాటుకునే విధంగా రక్తదానంతో ప్రాణధాతలుగా నిలవడం హర్షనీయమని యువసేన ఫ్రెండ్స్ సభ్యులను అభినందించారు. గత 10 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలవడం సంతోషదాయకం అన్నారు. జిల్లా డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఎంతో మందికి ప్రాణదానం చేసిన వారమవుతామని, రక్తదానంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రతీ ఒక్కరూ కనీసం ఆరు నెలలకోసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. అనంతరం యువసేన ఫ్రెండ్స్ సభ్యులు టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్‌లను




అందించారు. ఈ కార్యక్రమంలో యువసేన ఫ్రెండ్స్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా..స్నేహానికి కన్న మిన్న లోకాన లేదురా...

### స్నేహితుల దినోత్సవం సందర్భంగా బాల్యమిత్రునికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్‌న్యూస్(ఆగస్టు 03):స్నేహానికి కన్న మిన్న లోకాన లేదురా అన్న సినీగేయం ద్వారా స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని చాటుకున్నారు. వివరాలలోకి వెళ్తే కందుకూరు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన సీహెచ్ లింగం అలియాస్ కృష్ణ గత మూడు నెలల కిందట తన పనిచేసే అల్మార తయారి కంపెనీ వెళ్లి తిరిగి ఇంటింటి వస్తుండగా సాయంత్రం ఏడు గంటల సమయంలో రాచులూరు గేట్ సమీపంలో టిప్పర్ లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కుడి కాలు,చెయి ఎముకలు విరగడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్సకోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా 9 లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న కందుకూరు ఉన్నత పాఠశాలలో 1997–98 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవ సేవే మాధవ సేవగా భావించి ఎవరికి తోచిని సహాయాన్ని వారు అందించారు. స్నేహితులు అందరు కలిసి 45.వేలు రూపాయలను ఆదివారం మిత్రుని స్వ గృహంలో అందించారు. స్నేహితుల దినోత్సవం రోజున ఆపదలో మిత్రునికి ఆర్థిక సహాయం అందించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు బర్కం వెంకటేష్, సౌడపు శేఖర్ గౌడ్,ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్, జంగాచారీ, కె.సుభాష్, ఎడ్ల మల్లేష్, ఆర్.రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు (విద్యార్థి) అదృశం..

### కనబడితే చెన్గోముల్ పిఎస్ కు సమాచారం ఇవ్వండి : ఎస్సై భరత్ కుమార్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 3): పూడూర్ మండల పరిధిలో ని మన్నెగూడ సమీపంలో గల కేశవరెడ్డి స్కూల్ నుండి ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ముక్త వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ కేశవరెడ్డి పాఠశాలలో 7వ, తరగతి చదువుతున్నట్లు తెలిపారు. శనివారం తేదీ 2 ఆగస్టు 2025 రోజున సాయంత్రం 6 గంటలకు పాఠశాలలో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థి కుటుంబ సభ్యులకు ఇంటికి సమాచారం ఇవ్వటం ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపినట్లు చెప్పారు. ఎక్కడైనా ఈ బాలుడు కనిపిస్తే చెన్గోముల్ పోలీస్ స్టేషన్ కు /96768 54461 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత : ఎస్ ఐ పి.రాజు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ను మద్దెల బీడు గ్రామ శివారులో దామరగిద్ద పోలీసులు పట్టుకొని విచారించగా టిప్పర్ డ్రైవర్ తిప్పగేరి నరేష్ తండ్రి చంద్రప్ప, ఓనర్ భగవంతు తండ్రి శివప్ప, అనే వ్యక్తి శాసనపల్లి గ్రామం,మక్తల్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మద్దెలబీడు గ్రామ శివారులో పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డ్రైవర్ ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పి.రాజుతెలిపారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజు హెచ్చరించారు.

## నర్సింగపల్లి గ్రామంలో రేషన్ కార్డుల పత్రాలను అందజేసిన మాజీ కౌన్సిలర్ పద్మ పరశురాం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు నర్సింగయ్య పల్లి గ్రామంలో లబ్ధిదారులకు మేఘారెడ్డి సహకారంతో రేషన్ కార్డుల పత్రాలను అందజేసిన స్థానిక మాజి కౌన్సిలర్. పద్మ పరశురామ్ ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ గత పాలకులకు ప్రజలు ఓట్లు వేసి అవకాశం ఇస్తే 10 సంవత్సరాల్లో వాళ్లే లబ్ధి పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని...ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారుల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు.గౌరవనీయులు వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని నాల్గోవార్డు నర్సింగాయిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి మాజి కౌన్సిలర్. పద్మ పరశురామ్ హాజరైయ్యారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డుల పత్రాలను పంపిణి చేశారు. గౌరవ ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు.రేషన్ కార్డులు రాని వారు సమీప మీ సేవ కేంద్రాల్లో అప్లై చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి గారికి, స్థానిక మాజి కౌన్సిలర్ గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు. వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకులు. శేఖర్ రెడ్డి, రేషన్ షాపు డీలర్. రాం రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు. నక్క రాములు, మిరియాల వెంకట్ రాములు, బొప్పల రాములు, నక్క మహేష్, కురుమూర్తి, మహేష్, నరసింహ, కడమంచి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి దంపతులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం రోజు పేబ్బేరు సీనియర్ జర్నలిస్ట్ బుస్స రమేష్ కుమార్తె వివాహానికి హాజరైన మాజీ మంత్రి దంపతులు బీచుపల్లి లోని చందూరు నాగప్ప నాయుడు మోరియల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బుస్స అనిత %డ% రమేష్ ల ఆహ్వానం మేరకు వారి కుమార్తె శ్రావణి %డ% ఈశ్వర్ ల వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి %డ% వాసంతి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేసామి, మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి, విశ్వరూపం, నాయకులు , ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా

పాలమూరు మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశ రాజధాని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో టీఎన్జీవో జిల్లా నాయకులతో కలిసి పాల్గొంటామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజీవ్ రెడ్డి,చంద్ర నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో వెనుక బడిన వర్గాలకు మేమంతా మంది మాకు అంత వాటా అనే నినాదం ను నిజం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేసి అమలుకోసం కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర పతి ఆమోదం కోసం పమపడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈనెల ఐదు నుండి ఏడు వరకు జరిగే ధర్నాలో జిల్లా శాఖ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొంటామని వారు తెలిపారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి. - సి ఐ శివశంకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** యువత మత్తుకు దూరంగా ఉండాలని నారాయణపేట సి ఐ శివకుమార్ కోరారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో డ్రగ్స్ గంజాయి మద్యానికి బానిస అవుతున్న యువత భవిష్య త్తును కాపాడాలని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యం లో ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో సి ఐ శివ శంకర్ గారిచే పోస్టర్ ఆవిష్క రణ చేశారు.ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పెద్దిం టి రామకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రాంతా లతో పాటు గ్రామీణ ప్రాంతా లలో యువ కులను డ్రగ్స్ , గంజాయి మద్యం విక్రయాల మూలంగా వాటికి బానిస లుగా మారిన విద్యార్థు లు,యువకులు భవిష్యత్ పై ధ్యాస లేకుండ , జీవితం మీద బాధ్యత సమాజం పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా ప్రవర్తన ఉంటుందన్నారు. వాటిని కట్టడి చెయ్యాల్సిన పాలకులు ,అధికారులు విచ్చి లవిడిగా అనుమతులు ఇవ్వ డం మూలంగా దేశ భవిష్యత్ ను కాపాడాల్సిన యువతరం నేడు అంధకారంలోకి నెట్టబ డ్డారన్నారు. కుటుంబంపై వారి జీవితాలపై ఏమాత్రం ధ్యాస లేకుండా ప్రజలను బ్రాయబ్రాంతులకు గురి చేయ డం వంటి అనేక సంఘట నలు ప్రతిరోజూ దర్శనం ఇస్తున్నాయన్నారు. అందుక ని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ని యువతి యువకులు డ్రగ్స్ గంజాయి మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. వాటి నివారణ కొరకు విద్యార్థి యువకులు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని యువత భవిష్యత్తును కాపాడడం కోసం రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా యుకులను సమాజం పట్ల గౌరవ మర్యాదలు




ఉండేటట్లు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని పిలుపిచ్చారు. వాటి నివారణకై ప్రభుత్వాలు, అధికారులు పర్యవేక్షణ చేయాలని కఠిన చట్టాలు అమలుచేసి వాటిని నియం త్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై గాయత్రి, ప్రగతిశీల యువజ న సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి సిద్దు, జిల్లా ఉపాధ్యక్షులు సలీం,అంజి, మల్లేష్ సహాయ కార్యదర్శి రాము, మధు, తిరుమలేశ్ ,కోశాధికారి గణేష్ జిల్లా నాయకులు కృష్ణ, యల్లప్ప, బాల్ రాజ్,శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగ చేపల మార్కెట్ పట్టించుకోని అధికారులు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన చేపల మార్కెట్ నిరూపమైన ఉండిపోయింది దాదాపు పది సంవత్సరాల క్రితం మత్స్యకారులు అభివృద్ధి చెందాలన్నా ఉద్దేశంతో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేపల మార్కెటింగ్ నిర్మింప చేసింది మండల కేంద్రంలోని బిజినపల్లి రోడ్డు వైపు పెద్దవాగు పక్కన 10 లక్షల రూపాయలతో చేపల మార్కెట్ నిర్మించి బోరుమోటారు ఏర్పాటు చేశారు అప్పటి టిఆర్ఎస్ మంత్రి తలసాని శ్రీనివాస్



యాదవ్ ప్రారంభించారు ప్రారంభం చేపట్టినప్పటి నుండి చేపల మార్కెట్ నిరుపయంగా ఉండిపోయింది అప్పట్లో కొద్ది రోజులు మాత్రమే చేపల మార్కెట్ ను మత్స్యకారులు ఉపయోగించారు సంబంధిత అధికారులు చేపల మార్కెట్ ఉన్న విషయాన్ని మర్చిపోయారని పలువురు అంటున్నారు కనీసం బుధవారం జరిగే వారంతపు సంత రోజైనా చేపలను తీసుకొచ్చి మార్కెట్లోఏ విక్రయించాలని పలువురు కోరుతున్నారు సంత రోజు మార్కెట్లో చేపలను విక్రయించడం వల్ల దుర్వాసన వస్తుందని మార్కెట్టుకు వచ్చే వచ్చే మహిళలు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని చేపల మార్కెట్ ను సద్వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



## ఆర్మీ జవాన్ కు ఘన స్వాగతం పలికిన కొన్నూర్ గ్రామ ప్రజలు

**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన నందిమల్ల బాలరాజు తండ్రి నందిమల్ల పెద్ద తిరుపతయ్య 22 సంవత్సరాలు దేశసరిహద్దుల్లో విధులు నిర్వహించి దిగ్విజయంగా పూర్తి చేసుకొని వీడ్కోలు తీసుకొని నేడు స్వగ్రామం అయినా కొన్నూరు గ్రామానికి రావడంతో మాజీ సైనికులు కొన్నూరు గ్రామ ప్రజలు ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు బాలరాజుకు పూల మాలల తో డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా తీసుకెళ్లి ఇంటికి చేర్చారు. నందిమల్ల బాలరాజు మాట్లాడుతూ నేను దేశ సేవ లో 22



సంవత్సరాలు పూర్తి చేసుకుని నా సొంత గ్రామం కొన్నూరులోకి అడుగుపెడుతుంటే నా ఊరు నాకు ఇచ్చిన ఈ గౌరవం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ప్రతి ఒక్కరూ దేశ రక్షణ కొరకై సేవ చేయడానికి యువత ముందుకు రావాలి అని బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు బాల్ రెడ్డి , వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి, ఎల్లన్న, రమేష్ ,కాకి మహేష్, యువజన సంఘం అధ్యక్షులు రవీందర్ యాదవ్, కన్వీనర్ కురుమన్న , ఉపాధ్యక్షులు వాకిటి శివ, కిరణ్, విష్ణు, మురళి, బొగ్గు పెంటన్న, దేగ చారి, శ్రీను కోన్నూరు గ్రామ ప్రజలు, మాజీ సైనిక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు భూసేకరణ ఆపాలని రాస్తారోకో

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలంలో బలవంతపు భూసేకరణ ఆపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య , ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో జరిగిన భూ నిర్వాసితుల రాస్తారోకో లో మాట్లాడుతూ ప్రాజెక్ట్ క్రింద మొదటి విడతగా సేకరిస్తున్న భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరకు 14లక్షలు మాత్రమే ఇస్తామని రైతులను భయపెట్టి భూములను తీసుకోవడం రైతులను రోడ్డుపాలు చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ప్రభుత్వం పునరాలోచించుకొని బయట మార్కెట్ ధరను పరిగణనలో తీసుకొని ఎకరం 50లక్షలు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి నియోజక వర్గానికి ఒక న్యాయం ఇంకోప్రాంతానికి మరోరకంగా చూడడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే భూసేకరణ ఆపి రైతులతో చర్చించిన తరువాత ముందుకెళ్లాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జోషి, మొగులప్ప, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, చంద్రశేకర్, అశోక్, నారాయణ,బాలరాజు , కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా :
కోస్గి, కోస్గి రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757